జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు




| బుధవారం 18 మార్చి 2026 | పేజీలు : 04 | వెల - రూ 2/- | సంపుటి : 01 సంచిక : 289 | ప్రచురణ : తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : శెట్టి వెంకటేష్ |
|---|---|---|---|---|---|

## ఎంపీలతో జితేందర్ రెడ్డి ప్రత్యేక సమావేశం తెలంగాణకు నిధుల రాబడిపై దృష్టి

### ఎంపీలతో జితేందర్ రెడ్డి భేటీ.. తెలంగాణకు కేంద్ర నిధులపై చర్చ





సందేశం టైమ్స్, న్యూఢిల్లీ, మార్చి 18, ప్రతినిధి: ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి అందుబాటులో ఉన్న ఎంపీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా కేంద్రం నుంచి నిధులు రాబట్టేలా కృషి చేయాలని సూచించారు. తెలంగాణ భవన్ గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కులు, విభజన హామీల అమలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించగా, ఎంపీల అభిప్రాయాలు తెలుసుకొని వారి సూచనలు స్వీకరించారు. తెలంగాణ ప్రజలకు మేలు జరిగేలా సమిష్టిగా పనిచేయాలని జితేందర్ రెడ్డి సూచించారు. అలాగే కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ నిధులు, సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా ఎంపీలు కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, కడియం కావ్యతో పాటు రెసిడెంట్ కమిషనర్ డా.శశాంక్ గోయల్, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, తెలంగాణ భవన్ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులుగా గుర్తింపు.. వక్ఫ్ ఆస్తుల రక్షణకు కట్టుబడి ప్రభుత్వం



సందేశం టైమ్స్, అమరావతి, మార్చి 18, ప్రతినిధి: వైశ్యులను వేర్వేరు పేర్లతో కాకుండా అందర్నీ ఆర్యవైశ్యులుగా పరిగణించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోందని, త్వరలోనే దీనిపై జీవో తీసుకొస్తామని సంబంధిత వర్గాలకు హామీ ఇచ్చింది. వారి మనోభావాలను గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేసింది. అలాగే వక్ఫ్ ఆస్తుల రక్షణలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, గత పాలకులు జీవో 47 ద్వారా వక్ఫ్ బోర్డును వివాదాల్లోకి నెట్టారని విమర్శించింది. ఆ జీవోను రద్దు చేసి వక్ఫ్ బోర్డును పునర్వ్యవస్థీకరించినట్లు తెలిపింది. ఇప్పటివరకు 1500 వక్ఫ్ ఆస్తులను సర్వే చేసి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించింది. గత 21 నెలల్లో ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొంటూ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 4.38 లక్షల మందికి ఏడాదికి రూ.3,511 కోట్లు, 'తల్లికి వందనం' ద్వారా 4.5 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లుగా 19,215 మందికి రూ.264 కోట్లు, దీపం-2.0 పథకం కింద 6.20 లక్షల కుటుంబాలకు రూ.158 కోట్లు, ఇమామ్‌లకు రూ.5 వేలు, మౌజన్‌లకు రూ.10 వేల చొప్పున గౌరవ వేతనాలుగా రూ.180 కోట్లు అందిస్తున్నామని ప్రభుత్వం వెల్లడించింది.

## ఫార్మసిస్ట్ పోస్టులకు మార్చి 20న జాబ్ మేళా.. 100 ఉద్యోగాల భర్తీ

సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 18, ప్రతినిధి: ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ సంస్థతో కలిసి ఈ నెల 20న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ కార్యక్రమం జరగనుండగా, ఫార్మసిస్ట్ మరియు అసిస్టెంట్ ఫార్మసిస్ట్ విభాగాల్లో మొత్తం 100 పోస్టులను భర్తీ చేయనున్నారు. డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీతో పాటు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.16,383 నుండి రూ.19,769 వరకు వేతనం ఉండనుందని వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో మార్చి 20న నేరుగా హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు హెచ్ఆర్ ప్రతినిధి టి. రఘుపతిని సంప్రదించాలని తెలిపారు.


## పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై లోకేష్ ఆకస్మిక తనిఖీ





సందేశం టైమ్స్, ఎన్టీఆర్ జిల్లా, మార్చి 18, ప్రతినిధి: మైలవరం దేవునిచెరువు తారకరామా నగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఇటీవల భోజనం బాగాలేదంటూ పాఠశాల హెచ్ఎం డ్రామా ఆడించిన ఘటన నేపథ్యంలో ఈ తనిఖీ చేపట్టిన మంత్రి, విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి పరిస్థితిని అంచనా వేశారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భోజనం సరిగా లేకపోతే ముందుగా తల్లిదండ్రులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత బాధ్యులను మంత్రి హెచ్చరించారు.

## నీరా ప్రాసెసింగ్ యూనిట్ లీజు టెండర్ల గడువు పొడిగింపు



TELANGANA TODDY TAPPERS COOPERATIVE FINANCE CORPORATION LTD: HYDERABAD.

D.R. Uday Prakash
B.Com.,
Managing Director

2nd Floor, Washermen Fed. Building, DSS Bhavan premises, Masab Tank, Hyderabad 500028.
Email:tstoddytappers@gmail.com

Lr.No.028/TGTTCFC/2026, Dated:17.03.2026.

PRESS NOTE

It is to inform that the date for submission of Tenders/Bids for Leasing of entire Neera Processing Unit along with Neera café, (7) Commercial Shops & Banquet Hall has been extended from 18.03.2026 to 25/03/2026 up to 4.00 PM on all working days. Opening & Finalization of Technical & Financial Bids will be on 26/03/2026 at 11.00 AM & 02.30 PM The other terms & conditions mentioned in the Nonfiction No.028/TGTTCFC/2026 dated 09.03.2026 will be the same.

Therefore, all the Toddy Tappers Cooperative Societies in Telangana State are hereby requested to submit the Tenders/Bids upto 25/03/2026 - 4.00 PM on all working days in the Tender/Bid box available in the Office of the Telangana Toddy Tappers Cooperative Finance Corporation Ltd., Hyderabad. Opening & Finalization of Technical & Financial Bids will be on 26/03/2026 at 11.00 AM & 02.30 PM at Conference Hall, 6th Floor, DSS Bhavan, Masabtank, Hyderabad.

MANAGING DIRECTOR
TGTTCFCL, HYDERABAD.

సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 18, ప్రతినిధి: తెలంగాణ తాటి తాపర్లు సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో నీరా ప్రాసెసింగ్ యూనిట్, నీరా కేఫే, 7 వాణిజ్య దుకాణాలు, బ్యాంక్వెట్ హాల్ లీజుకు సంబంధించిన టెండర్ల సమర్పణ గడువును మార్చి 18 నుంచి మార్చి 25 వరకు పొడిగించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డి.ఆర్. ఉదయ ప్రకాష్ తెలిపారు. అన్ని పని దినాల్లో మధ్యాహ్నం 4 గంటల వరకు టెండర్లు సమర్పించవచ్చని పేర్కొన్నారు. టెక్నికల్ మరియు ఫైనాన్షియల్ బిడ్స్ తెరవడం, తుది నిర్ణయం మార్చి 26న ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మసాబ్ ట్యాంక్‌లోని డీఎస్సెస్ భవన్ 6వ అంతస్తు కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 9న జారీ చేసిన నోటిఫికేషన్‌లోని నిబంధనలు యథాతథంగా అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని తాటి తాపర్ల సహకార సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా టెండర్లు సమర్పించాలని సూచించారు.

## సెక్యులర్ విలువలకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం: మంత్రి పొంగులేటి



సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 18, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ సర్వమతాలకు సమాన ప్రాధాన్యతనిచ్చే సెక్యులర్ పార్టీ అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సర్వమతాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే), తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో ముఖ్య ఆహ్వానితుడిగా పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, మైనారిటీలు ఎల్లప్పుడూ ఆ పార్టీకి అండగా నిలిచారని పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ దేవులపల్లి అమర్, జాఫర్ జావీద్, ఎంఏ మాజిద్, విరాహత్ అలీ, కె. రామనారాయణ, సయ్యద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో టిఆర్పీకి భారీ చేరికలు అగ్రవర్ణ పార్టీలకు ఎదురుదెబ్బ





సందేశం టైమ్స్, సిద్దిపేట జిల్లా, మార్చి 18, ప్రతినిధి: సిద్దిపేట జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ)లో భారీగా చేరికలు చోటుచేసుకోవడంతో అగ్రవర్ణ పార్టీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. చిన్నకోడూరు మండలం నుంచి వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు టీఆర్పీలో చేరగా, పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రజల కోసం పోరాడుతున్న టీఆర్పీతోనే తమ బ్రతుకులు మారుతాయని చేరిన వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలేరు రాములు, తుమ్మల లింగమూర్తి, ముక్కెర రవి, అల్వాల రాజు, తాటికొండ పోశయ్య, సాయిల కనకయ్యతో పాటు యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు పి. నర్సింగ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం వెంకటేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి పొంగులేటి.

సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 18, ప్రతినిధి: రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీయూడబ్ల్యూజే), తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజేఎఫ్) సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, కమిటీలో జర్నలిస్టుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, జఫర్ జావేద్, ఎం.ఏ. మజీద్, కె. విరాహత్ అలీ, కె. రామనారాయణ, సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ భవన్‌లో ఉగాది వేడుకలు ఘనంగా.. గవర్నర్ శుభాకాంక్షలు





సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 18, ప్రతినిధి: తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జనకి శుక్లాతో కలిసి లోక్ భవన్‌లో నిర్వహించిన ఉగాది (తెలుగు నూతన సంవత్సరం) వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా గవర్నర్ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉగాది పండుగ తెలుగు సంస్కృతిని ప్రతిబింబిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. కొత్త సంవత్సరాన్ని కృషి, అంకితభావం, నిబద్ధతతో ఆహ్వానించాలని, నిస్వార్థ సేవ, సత్కార్యాల ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పండితుడు శంకరమంచి శివశాయి శ్రీనివాస్ పంచాంగ పఠనం చేయగా, బెంగళూరుకు చెందిన ఎన్‌సీఆర్టీ బృందం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజహరుద్దీన్, పలువురు ఎమ్మెల్యేలు, న్యాయమూర్తులు, సైనిక అధికారులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ గవర్నర్‌ను కలిసిన మాజీ ఎంపీ బీబీ పాటిల్



సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 18, టీ సంగమేశ్వర్: తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన శివ ప్రతాప్ శుక్లను మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన బీబీ పాటిల్, రాష్ట్ర అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాసేవా కార్యక్రమాలు, అభివృద్ధి అంశాలపై ఇరువురూ పరస్పరం చర్చించుకున్నట్లు సమాచారం.


# ప్రసూతి సెలవులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

సందేశం టైమ్స్, న్యూఢిల్లీ, మార్చి 18, ప్రతినిధి: ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించి, దత్తత తీసుకున్న బిడ్డ వయసు మూడు నెలల కంటే తక్కువ ఉంటేనే సెలవులకు అర్హత అనేది సరికాదని స్పష్టం చేసింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్ 2020లోని సెక్షన్ 60(4) రాజ్యాంగ విరుద్ధమని వ్యాఖ్యానించింది. చిన్నారి వయసుతో సంబంధం లేకుండా దత్తత తీసుకున్న సమయం నుంచి మహిళలకు 12 వారాల ప్రసూతి సెలవులు తీసుకునే హక్కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ తీర్పుతో దత్తత తల్లుల హక్కులకు మరింత రక్షణ లభించనుంది.

# కరెంట్ బిల్లో పేరు మార్పు ఇప్పుడు సులభం.. అధికారిక ప్రక్రియ విడుదల

సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 18, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ బిల్లో పేరు మార్చడం కోసం తెలంగాణ స్టేట్ సదర్న పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (TSSPDCL) అధికారికంగా సులభమైన ఆన్‌లైన్/ఆఫ్లైన్ ప్రక్రియను అందిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సేవ ద్వారా ఇంటి వద్దే ఉండగా పేరును మార్చుకోవచ్చు. దీనికై అవసరమైన డాక్యుమెంట్లలో గుర్తింపు పత్రాలు (ఆధార్, పాన్), రిజిస్టర్డ్ సేల్ డీడ్/గిఫ్ట్ డీడ్ వంటి ఓనర్షిప్ పత్రాలు, రూ.100 నాన్-జ్యూడీషియల్ స్టాంప్‌పై ఇండెమ్నిటీ బాండ్, అవసరమైతే నో-ఒబ్జెక్షన్ సర్టిఫికేట్ (NOC) ఉన్నాయి. ఇలా సన్నద్ధించిన డాక్యుమెంట్లను TSSPDCL అధికారిక వెబ్‌సైట్ లేదా సమీప కన్జ్యూమర్ సర్వీస్ సెంటర్ ద్వారా సమర్పిస్తే, అధికారాల పరిశీలన తర్వాత కరెంట్ బిల్లులో మీ పేరు మార్చి అప్డేట్ చేస్తారు. అధికారిక ప్రక్రియ ప్రకారం, 7 రోజులలోపే స్పష్టమైన సమాధానం కూడా పొందవచ్చని చేశారు. ఈ నిర్ణయంతో కొత్తగా కనెక్షన్ తీసుకొనాల్సిన భ్రమ తొలగగా, ఇప్పటికే ఉన్న కనెక్షన్‌ను పేరులో మార్చుకోవడం మరింత సులభతరం అయిందని అధికారులు తెలిపారు.

# ఎన్నికల కమిషన్ అన్ని వర్గాల పరిష్కారాలతో ఎన్నికలను స్వచ్ఛం,న్యాయపూర్వకంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉంది – CEC గ్యానేశ్ కుమార్




సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 18, ప్రతినిధి: కేంద్ర ఎన్నికల కమిషన్ అధ్యక్షుడు గ్యానేశ్ కుమార్ పేర్కొన్నారు, ఎన్నికల కమిషన్, లక్షల మంది ఎన్నికల అధికారులు మరియు భద్రతా సిబ్బందితో కలిసి ఎందరోని పాల్గొనదగిన, స్వచ్ఛమైన, న్యాయపూర్వక, పారదర్శక, సులభమైన మరియు శాంతియుత ఎన్నికలను నిర్వహించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా 2026 ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, ఎన్నికల సమయానికి ప్రతి ఒక్కరి హక్కులు, అంగీకారాలు సురక్షితంగా ఉంటాయని హామీ ఇచ్చారు.

# బేటీ జన్మోత్సవం: ఆడపిల్లల సాధికారతకు ప్రత్యేక ప్రోత్సాహం



సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 18, ప్రతినిధి: సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మహిళా సాధికారత కేంద్రం సహకారంతో బేటీ జన్మోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పుట్టిన ఆడ శిశువులను గౌరవిస్తూ బేటీ జన్మోత్సవ కిట్లు మరియు ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన డీడబ్ల్యూఓ, డీఎంహెచ్ఓ, ఆడపిల్లలు మరియు మగపిల్లలను సమానంగా చూడాలి, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి, పుట్టిన శిశువులకు మొదటి ఆరు నెలల్లో తల్లి పాల ఇవ్వాలి అని వివరించారు. మహిళా సాధికారత కేంద్రం సేవలను అవసరమైతే వినియోగించుకోవాలని, బాలికల హక్కుల పరిరక్షణ, పోషణ మరియు విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ నాగనిర్మల, మహిళా సాధికారత కేంద్ర సమన్వయకర్త పల్లవి, ఆసుపత్రి సిబ్బంది మరియు ఇతర అధికారులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా నిర్వహించారు. అదే విధంగా పటాన్చెరువ్ ఏరియా ఆసుపత్రిలో కూడా బేటీ జన్మోత్సవ కిట్లు అందజేయబడ్డాయి.

# హుజూర్నగర్ పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం విజయవంతం చేయాలి – జిల్లా కలెక్టర్

## హుజూర్నగర్ పరిసరాల పరిశుభ్రతలో విద్యార్థులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యం






సందేశం టైమ్స్, సూర్యాపేట, మార్చి 18, ప్రతినిధి: 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు, ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలి. మంగళవారం హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలని సూచించారు. పట్టణ పరిశుభ్రత కోసం మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని, వార్డుల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీ శుభ్రపరచడం, రోడ్లను పరిశుభ్రంగా ఉంచడం వంటి కార్యకలాపాలను ప్రజా ప్రతినిధులు, అధికారులు చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను సందర్శించి కిచెన్ షెడ్, త్రాగునీరు, టాయిలెట్స్, వంటశాలలను పరిశీలించి, 6వ తరగతి విద్యార్థులతో తెలుగు పాఠం, మ్యాథ్స్ నిర్వహించారు. విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హుజూర్నగర్ తహసిల్దార్ కవిత, ప్రధానోపాధ్యాయులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడల్ హౌసింగ్ కాలనీ పనులను త్వరితగతిన పూర్తి చేయండి – జిల్లా కలెక్టర్ ఆదేశం



సందేశం టైమ్స్, సూర్యాపేట, మార్చి 18, ప్రతినిధి: హుజూర్నగర్ మండల కేంద్రంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్ట వద్దని మోడల్ హౌసింగ్ కాలనీ, అంతర్గత రోడ్లు, సభాస్థలిని, మొక్కలు నాటడం, హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించి మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హతలేని వారికి జాబితాలో పేరు ఉండకూడదని స్పష్టీకరించారు. అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ప్రక్రియ చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ్, జిల్లా ఉద్యానవన అధికారి నాగయ్య, మిషన్ భగీరథ కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పి హెచ్ సి మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి – జిల్లా కలెక్టర్ సూచన






సందేశం టైమ్స్, సూర్యాపేట, మార్చి 18, ప్రతినిధి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి పి హెచ్ సి లో నిర్వహించే మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం మేళ్లచెర్వు పి హెచ్ సి లో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్యాంప్ లో జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, మహిళలకు గర్భాశయ కేన్సర్, కంటి సమస్యలు, బిపి, షుగర్, చిన్న పిల్లల ఎత్తు, పోషకాహార లోపాలకు సంబంధించిన వైద్యులు అందరూ వస్తూ వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అందిస్తున్నారు. అవసరమైతే శస్త్రచికిత్సల కోసం జనరల్ హాస్పిటల్ కు రిఫర్ చేయబడుతున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం ఈ క్యాంప్‌లో 300 మంది ఓపి నమోదు అయ్యారని కలెక్టర్ తెలిపారు. పిహెచ్ సి లో సాధారణ ప్రసవాలు పెరుగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

అదేవిధంగా కలెక్టర్ మేళ్లచెర్వు మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించి, హాస్టల్ గదులు, వంటశాల పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థుల చదువుకు, పాఠశాల గౌరవానికి ప్రతీ విద్యార్థి ప్రతి సబ్జెక్టులో కనీసం 70% మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ మాధవ్ కుమార్, డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్యులు యస్వంత్, మణి, ప్రజ్ఞ, సాయి శ్రీ, వెంకటేష్, సమీర, మెడికల్ అధికారి, వైస్ ప్రిన్సిపాల్ మధు, తహసిల్దార్ సురేందర్ రెడ్డి, సర్పంచ్ బచ్చు పద్మావతి, ఉప సర్పంచ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయాల సమీక్షా సమావేశం: ఫైల్స్, హాజరు, సిబ్బంది సమయపాలనపై కలెక్టర్ సూచనలు




సందేశం టైమ్స్, సూర్యాపేట, మార్చి 18, ప్రతినిధి: ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం కలెక్టరేట్ సమావేశ మదిరంలో సమీకృత జిల్లా కార్యాలయాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి కార్యాలయ ఆవరణ శుభ్రంగా ఉంచాలని, ఫైల్స్, ఫర్నిచర్ క్రమ పద్ధతిలో అమర్చాలని, పనికిరాని ఫర్నిచర్‌ను డిస్పోజల్ చేసుకోవాలని, రన్నింగ్ మరియు క్లోజింగ్ ఫైల్స్ వేర్వేరు ఉంచాలని, ఇన్-వార్డు, అవుట్-వార్డు, పిఆర్ రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సిబ్బంది హాజరు పట్టికలో సంతకం చేసి మాత్రమే బయలుదేరాలని, హాజరు లేకపోతే తప్పనిసరిగా సెలవు దరఖాస్తు సమర్పించాలని, లేకపోతే అధికారి బాధ్యత వహించాల్సిందిగా స్పష్టం చేశారు. ప్రతి కార్యాలయంలో పెండింగ్ పనులు ఉండకూడదని, ఫైల్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని, ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మరియు పేస్ అటెండెన్స్ యాప్‌లో హాజరు నమోదు చేసుకోవాలని హేతువు చెప్పారు. సమావేశంలో అన్ని కార్యాలయ జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్ కీలకం - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 18, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు, డిజిటల్ యుగంలో తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందని.కృత్రిమ మేధస్సు ద్వారా తయారవుతున్న కంటెంట్, తప్పుదారి పట్టించే చిత్రాలు, తప్పుడు సమాచారాన్ని గుర్తించి నిజమైన వార్తలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని అన్నారు.ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "వార్తలాప్ (VARTALAP)" వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ కలిసి జ్యోతి ప్రాజ్వలన చేసి వర్క్‌షాప్ ప్రారంభించారు. సుమారు 130 మంది ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, చిన్న తప్పుదారి పట్టే సమాచారం కూడా సమాజంలో భయం, ప్రజల నమ్మకంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని, మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంలాంటిదని తెలిపారు.జర్నలిస్టులు నైతిక విలువలతో నాణ్యమైన వార్తలు అందించాలి, ప్రభుత్వ పథకాలపై సరిగ్గా అవగాహన కల్పించాలి అని సూచించారు.పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్, పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ తప్పుడు వార్తలను గుర్తించి ఖండించడంలో కీలక బాధ్యత వహిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని ప్రజలకు ఖచ్చితంగా చేరవేయడంలో పీఐబీ ప్రధాన పాత్ర పోషిస్తున్నదని వివరించారు.వర్క్‌షాప్‌లో లింగ సమానత్వం, మహిళల సంక్షేమ పథకాలు, జర్నలిజంలో ఏ ఐ వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జ్యోతి సజయ, సత్యప్రియ తదితరులు ఏ ఐ సాధనాలను ఎలా వినియోగించాలో, వ్యక్తిగత సమాచారం పంచుకునేటపుడు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అంశాలను వివరించారు.వర్క్‌షాప్ ముగింపులో జర్నలిస్టులతో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించి, పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ వారి సూచనలు సంబంధిత మంత్రిత్వ శాఖలకు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# జిల్లాలో డిజిటల్ హెల్త్ కార్డుల అమలుకు సమగ్ర యాక్షన్ ప్లాన్ - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 18, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న డిజిటల్ హెల్త్ కార్డుల నమోదు కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడానికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా కేంద్రంలోని జాతీయ/general ఆసుపత్రి వరకు అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.మంగళవారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, జిల్లా వైద్యాధికారులు డాక్టర్ ఎం. వసంతరావు, డాక్టర్ శశాంక్, డాక్టర్ నాగ నిర్మల తో సమావేశం నిర్వహించి డిజిటల్ హెల్త్ కార్డు ప్రక్రియను వేగవంతం చేసుకుని సమర్థవంతంగా అమలు చేయడానికి పథకాలను సమీక్షించారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు, డిజిటల్ హెల్త్ కార్డులు ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని. ప్రతి అర్హుడికి హెల్త్ ఐడి నమోదు అయ్యేలా అధికారులు కృషి చేయాలి. అవసరమైన సిబ్బంది, పరికరాలు, అవగాహన మరియు ప్రాథమిక నివేదికలను ముందస్తుగా సిద్ధం చేయాలని స్పష్టంగా సూచించారు.నమోదు ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగించడానికి తగిన సిబ్బంది నియామకం, సాంకేతిక లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు, ఓపీ కేంద్రాల సజావుగా సిద్ధం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయడం ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి సమగ్ర భూ రీ-సర్వే చేయించుకోవాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 18, ప్రతినిధి: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు, భూములకు సంబంధించిన వివాదాలు తగ్గించి రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా పాల్గొని తమ భూములను రీ-సర్వే చేయించుకోవాలి. మంగళవారం నాగలిగిద్ద మండలంలోని వల్లూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో భూముల రీ-సర్వేపై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.జిల్లాలో ఎంపిక చేసిన 17 గ్రామాల్లో సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపింది. రెవెన్యూ మరియు అటవీశాఖ అధికారుల సమన్వయంతో ఆధునిక రోవర్ సాంకేతికతను వినియోగించి వ్యవసాయ భూముల రీ-సర్వే నిర్వహించి, భూముల ఖచ్చితమైన హద్దులను నిర్ధారించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రక్రియ పూర్తయిన తర్వాత భూములపై ఉన్న అనేక వివాదాలు తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందని, భూముల కొలతలు సరిగ్గా నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను రీ-సర్వే చేయించుకుంటే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, గ్రామ ప్రజలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెద్ద రెడ్డిపేట గ్రామంలో మద్యం నిషేధం - గ్రామ సర్పంచ్



సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 18, ప్రతినిధి: పుల్కల్ మండలం లోని పెద్దారెడ్డిపేట గ్రామంలో మద్యం నిషేధించడానికి గ్రామ సభ ఏకగ్రీవ తీర్మానం చేసిందని గ్రామ సర్పంచ్ కుమ్మరి అనసూజా లింగయ్య తెలిపారు. ఉగాది పండగ తర్వాత గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మితే 10,000 రూపాయల కఠిన జరిమానాలు విధించబడుతాయని, మద్యం నివారక చర్యలకు సహకరించే వారికి 5,000 రూపాయల బహుమతి ఇవ్వబడుతుందని ఆమె పేర్కొన్నారు.గ్రామ సభ తీర్మాన ప్రక్రియలో గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో మద్యం అక్రమ అమ్మకాలను అరికట్టడం, శాంతిభద్రతను, కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

# ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు సమర్ధవంతంగా అందించాలి - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫార్మసీ, వసతి గృహాలు, స్టేడియం సౌకర్యాలను సమగ్రంగా తనిఖీ చేసిన కలెక్టర్**





సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 18, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం సూచించారు, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి.ఈ సందర్భంగా మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, శెట్కార్ గ్రౌండ్స్ మరియు ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని కలెక్టర్ సబ్ కలెక్టర్ ఉమా హారతితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని పరిశీలించి, వైద్యులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఓపీలో రోగుల వివరాలపై ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలను సమీక్షించారు. ఫార్మసీ గదిలో మందుల స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి, అవసరమైన అన్ని ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు.అనంతరం శెట్కార్ గ్రౌండ్స్‌ను సందర్శించి, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మరియు మరమ్మత్తులకు అవసరమైన అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. స్టేడియం వినియోగానికి డైలీ రెంట్ నిర్ణయించటం, పరిధిలోని షాపుల రెంట్ బకాయిలను వసూలు చేయాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డికి సూచించారు.తదనంతరం ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహంలో రూఫ్ లీకేజీ, డ్రైనేజీ తదితర మరమ్మత్తులకు అవసరమైన అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈడబ్ల్యూఐడీసీ ఏఈకి ఆదేశించారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ ఉమా హారతి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# హిందూపురంలో మెగా జాబ్ మేళా: 1903 మంది యువతికి ఉద్యోగ అవకాశాలు

సందేశం టైమ్స్, హిందూపురం, మార్చి 18, ప్రతినిధి: హిందూపురం నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి స్థానిక శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హిందూపురంలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయం; ఈ జాబ్ మేళాకు వచ్చిన 5323 మంది అభ్యర్థులలో 1903 మంది ఉద్యోగాలకు ఎంపికగా సంతోషం కలిగించగా, మరో 868 మందిని షార్ట్ లిస్ట్ చేసి తర్వాతి దశల ఇంటర్వ్యూలు నిర్వహించనట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 110 సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.




# పొట్టి శ్రీరాములు 125వ జయంతి: అమరావతిలో 58 అడుగుల త్యాగ శిల్పం ఆవిష్కరణ

సందేశం టైమ్స్, అమరావతి, మార్చి 18, ప్రతినిధి: అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతిలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో సంతోషానిస్తోంది; ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజుల నిరాహారదీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహాన్ని '#అమరజీవిత్యాగశిల్పం' పేరుతో ఏర్పాటు చేయడం మంచి పరిణామం. ఈ త్యాగశిల్పం ద్వారా అమరజీవి చేసిన త్యాగానికి గుర్తు, గుర్తింపు లభించి, ప్రతి సందర్శకునికి ఆయన త్యాగ స్ఫూర్తి గుర్తుకు వస్తుంది. తెలుగు రాష్ట్రం కోసం ఆయన చేసిన త్యాగాన్ని తెలుగు జాతి కలకాలం గుర్తు పెట్టుకోవాలి.

# మహారాజ్ పాపన్న గౌడ్ ఆత్మబలిదానం దినోత్సవానికి వారసులందరిని ఆహ్వానం




సందేశం టైమ్స్, ఢిల్లీ, మార్చి 18, ప్రతినిధి: డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ పాపన్న మహారాజ్ వారసులందరికి ఏప్రిల్ 2న ఢిల్లీలో నిర్వహించనున్న "మహారాజ్ పాపన్న గౌడ్ ఆత్మబలిదానం దినోత్సవ" కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని ముఖ్యంగా విజ్ఞప్తి చేశారు. అందరూ సకాలంలో ట్రైన్, ఫ్లైట్ రిజర్వేషన్లు చేసుకుని ఉదయం ఢిల్లీ చేరుకునేలా ప్రణాళిక చేసుకోవాలని, అక్కడి వసతి, భోజనం నిర్వాహకులు సమకూర్చుతారు కాబట్టి ఈ ఆహ్వానం మేరకు హాజరు కావాలని కోరారు.

## జోగిపేటలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహణ – మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి



సందేశం టైమ్స్, జోగిపేట, మార్చి 18, ప్రతినిధి: జోగిపేటలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 15వ వార్డు మైనార్టీ సభ్యుల ఆధ్వర్యంలో దావత్–ఇ–ఇఫ్తార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉపవాస విరమణ చేశారు. చైర్మన్ మాట్లాడుతూ రంజాన్ మాసం సోదరభావం, సహనం, పరస్పర గౌరవం, సేవా భావాన్ని పెంపొందించే పవిత్ర కాలమని, సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా జీవించాలనే సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మమ్మద్ ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

## అవి పువ్వులు కాదు వడగల్లు



సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 18, ప్రతినిధి: ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం తీవ్ర ప్రభావం చూపింది. మంగళవారం పుల్కల్ మండలంలోని పెద్దరెడ్డిపేట మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద భారీ వడగళ్ల వాన కురిసింది. గార్డెన్ ఏరియాలో పచ్చటి గడ్డపై వడగల్లు పడడంతో తెల్లని పూలు పరిచినట్లుగా కనిపించాయి. ఈదురు గాలుల కారణంగా పలుచోట్ల మొక్కలు, చెట్లు నేలకొరిగాయి. స్థానికులు ఈ దృశ్యాన్ని ఆసక్తిగా పరిశీలించినప్పటికీ, పంట నష్టంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్వాడి మహిళల ఆవేదన



సందేశం టైమ్స్, పటాన్చెరు, మార్చి 18, ప్రతినిధి: పటాన్చెరువు మండలం అంగన్వాడి మహిళలు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నా, ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18 వేల వేతనం అమలు చేయకపోవడం, నిరసనలు వ్యక్తం చేసినప్పుడు అక్రమ అరెస్టులు చేయడం అక్రమమని పేర్కొన్నారు. రేవంత్ అన్న అని పిలిచినందుకు అరెస్టులు జరిపే విధానం అన్యాయమని, కనీస సౌకర్యాలు కూడా కల్పించక ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.

## చింతకానిలో ఘనంగా కట్ట మైసమ్మ తల్లి మొక్కులు చెల్లింపు



సందేశం టైమ్స్, చింతకాని, మార్చి 18, ప్రతినిధి: ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని నల్లచెరువుపై కొలువుతీరి ఉన్న కట్టమైసమ్మ తల్లి మొక్కులును మత్స్యశాఖ అధ్యక్షుడు జలగనబోయిన కృష్ణ ఆధ్వర్యంలో ముదిరాజు కుటుంబాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా ముక్కులు చెల్లించుకున్నారు.



## భగత్ సింగ్ 95వ వర్ధంతి యువజన ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

సందేశం టైమ్స్, చింతకాని, మార్చి 18, ప్రతినిధి: విప్లవ వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ స్మారక యువజన ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా చింతకాని ఎస్సై వీరేందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు పాల్గొన్నారు. బొడ్డు మధు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరంలో యువతకు మార్గదర్శకులుగా నిలిచిన భగత్ సింగ్ ఆశలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని, సమాజ మార్పు కోసం చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారని చెప్పారు. ఎస్సై వీరేందర్ సమాజానికి పట్టిపీడిస్తున్న గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ యాప్స్ పై యువతకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి అజయ్ గోపి, మండల నాయకులు నందకిషోర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎంఈఓ మోరంపూడి సత్యనారాయణకు మాజీ ఎంపీ నామ నివాళి



సందేశం టైమ్స్, తల్లాడ, మార్చి 18, ప్రతినిధి: తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ మోరంపూడి సత్యనారాయణ గారి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్సభ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్వగృహానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించిన ఆయన, సోదరుడు మోరంపూడి ప్రసాద్ రావు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, తల్లాడ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీను, దుగ్గిదేవర అజయ్, బీఆర్ఎస్ నాయకులు నాయుడు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ కనకయ్య, శెట్టిపల్లి లక్ష్మణరావు, వెంకటరెడ్డి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర సమరయోధులు గంజి నారాయణకు ఘన నివాళులు

సందేశం టైమ్స్, ఖమ్మం, మార్చి 18, ప్రతినిధి: స్వాతంత్ర సమరయోధులు టిడిపి నాయకులు గంజి నారాయణ గారి పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచినఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు. ఆయన తో పాటు మధిర పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పల్లపోతు వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మధిర మున్సిపాలిటీ 19వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు, మధిర శివాలయం మాజీ అధ్యక్షులు వంకాయలపాటి నాగేశ్వరరావు, కర్నాటి శ్రీనివాసరావు, కపిలవాయి జగన్మోహన్రావు, ఆళ్ల నాగబాబు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## బిజెపి మండల అధ్యక్షుడు కొండా గోపి చింతకాని తాసిల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ హామీలు నెరవేర్చడంలో విఫలమని వినతిపత్రం అందజేత



సందేశం టైమ్స్, చింతకాని, మార్చి 18, ప్రతినిధి: తెలంగాణ బిజెపి రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశాల ప్రకారం చింతకాని మండల తాసిల్దార్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కొండా గోపి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, పెన్షన్ల పెంపు, రైతు భరోసా కింద కౌలు రైతులకు 15000, వ్యవసాయ కూలీలకు 12000, వరి పంటకు 500 బోనస్, యువ వికాసం కింద 5లక్షల వరకు విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు, మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, 500 కేజీ గ్యాస్ సిలిండర్, చేయూత కింద 4000 నెలవారీ ఫించు, 10లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా వంటి హామీలను అమలు చేయలేదని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ధర్నాలు, రోకోలు చేపడతామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఆవులూరు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కోరిపెల్లి శ్రీను, చెన్నూరి నాగచారి, వేముల ఎల్లయ్య, గోదాప్రసాద్, పులి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా షేక్ ఉస్మాన్‌కు ₹20,000 చేయూత



సందేశం టైమ్స్, ఖమ్మం, మార్చి 18, ప్రతినిధి: 17/3/26న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థి షేక్ ఉస్మాన్ (కొణిజర్ల)కు ₹20,000/- చేయూత చెల్లింపు చెక్కును ఖమ్మం ఖజానా శాఖ ఉపసంచాలకులు శ్రీవై శ్రీనివాసరెడ్డి గారి ద్వారా అందజేశారు.

## ప్రాణం కాపాడండి: కటిక పేదరికంలో నర్సింగ్ విద్యార్థిని.. బ్రెయిన్ ట్యూమర్‌తో పోరాటం!

కోదాడ, సందేశం టైమ్స్, ప్రతినిధి శెట్టి వెంకటేష్: విధి ఆడిన వింత నాటకంలో ఒక నిరుపేద నర్సింగ్ విద్యార్థిని ప్రాణం ఊగిసలాడుతోంది. కోదాడలోని వందన స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో GNM చదువుతున్న కంభంపాటి రాజసులోచన జీవితం కన్నీళ్ల ప్రాయమైంది. మొదట గుండె ఆపరేషన్ జరిగి కోలుకుంటున్న తరుణంలోనే, ఏడాది తిరగకముందే కంటి చూపు మందగించింది. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రికి వెళ్లగా, రెండు కళ్లు పోయే ప్రమాదం ఉందని, ఆపరేషన్ చేసే అవకాశం కూడా లేదని వైద్యులు తేల్చి చెప్పారు. అంతుచిక్కని ఈ అనారోగ్యానికి కారణం వెతకగా, కిమ్స్ ఆసుపత్రిలోని న్యూరో సర్జన్ల పరీక్షల్లో మెదడులో భారీ గడ్డ (బ్రెయిన్ ట్యూమర్) ఉన్నట్లు నిర్ధారణ అయింది. రాజసులోచన భర్త సోమయ్య ఒక ప్రైవేట్ ఉద్యోగిగా పని చేస్తూ, అప్పులు చేసి భార్యను చదివిస్తూనే మరోపక్క ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్న ఆమెను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఇప్పటికే గుండె ఆపరేషన్ కోసం చేసిన అప్పుల భారంతో కుంగిపోతున్న ఆ కుటుంబానికి, ఇప్పుడు బ్రెయిన్ ఆపరేషన్ ఖర్చు పెనుభారంగా మారింది. "నా భార్య ప్రాణాలు కాపాడండి" అంటూ ఆ భర్త చేస్తున్న ఆర్తనాదం దాతల హృదయాలను కలచివేస్తోంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఈ నిరుపేద విద్యార్థినిని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని వారు ప్రార్థిస్తున్నారు. సహాయం చేయదలచిన వారు సోమయ్యను +91 95057 96435 నంబర్ ద్వారా సంప్రదించగలరు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) – రిజిస్ట్రేషన్ నం :TGTEL/25/A0348, టైటిల్ కోడ్: Sandhesham Times, ప్రచురణ స్థలం: 3-82, వాయిల సింగారం గ్రామం, అనంతగిరి మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త / యజమాని : కాసే అమృత, మొబైల్: 9052045435, ఈ-మెయిల్: sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్: www.sandeshamtimes.com, ముద్రణ స్థలం: సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press), 3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ – 522006.